# సత్యనారాయణ వ్రతం

కథ

అంబల్ల జనార్దన్



ముంబయి శివార్లలో ఓ బహుళ అంతస్తు భవనం, బేస్‌మెంట్, స్టిల్ట్‌కాకుండా అయిదంతస్తుల పోడియం పార్కింగ్, ఆపై ముప్పై అంతస్తులు. ప్రతి అంతస్తుకు నాలుగు చొప్పున, మొత్తం నూటిరవై ఫ్లాట్లు. మూడొందల కార్లకు పార్కింగ్ సౌకర్యం, క్లబ్, స్విమ్మింగ్‌పూల్, స్పా, జాగింగ్ ట్రాక్, ఇలాంటి అధునాతన హంగులు, అందులో ఒక్కో ఫ్లాటు ఖరీదు కోటి పైనే ఉంటే, పార్కింగ్‌కు పదిలక్షలు కక్కాలి. మొత్తంమీద డబ్బులో తేలియాడే శ్రీమంతుల ఆవాసమది!

ఆదిలాబాదు జిల్లాకు చెందిన ఆకుల ఆనందరావుకు అదృష్టం కలిసొచ్చి, ఆ బిల్డింగులో ఓ ఫ్లాటుకు సొంత దారయే యోగం కలిగింది. నిర్మల్ దగ్గరి చింతల్ చంద నుంచి స్కైవే టవర్స్ వరకైన ఆనందరావు ప్రస్థానం, మధ్యలో ఎన్నో ఒడిదుడుకుల నెదుర్కొంది. ఆ రెంటి మధ్య దూరం అయిదొందల మైళ్ళే అయినా వాటి మధ్య వ్యత్యాసం హస్తిమ శకాంతరం.

పశువులు కాసే కుటుంబపు గుడిసెక్కడ? ఫైవ్ స్టార్ వసతుల ఫ్లాటెక్కడ? ఇదంతా ఓ ఫెయిరీ టెయిల్‌లా ఉంది కదూ? కాని ఇది నిఝంగా నిజం. ఆ ప్రయాణం లోని కొన్ని మైలురాళ్ళను మటుదాం, పదండి... ముందుకు.

మనదేశాన్ని తెల్లదొరలు పాలించినప్పటి చివరి రోజులు. ఎంతో కష్టంతో ఏడవతరగతి వరకు ఆశాలును చదివించి ఆపై చేతులెత్తేశాడు సాయిలు. పది మంది సభ్యుల కుటుంబం. అందరికీ నోట్లోకి నాలుగు వేళ్ళు పోవాలంటే పిల్లలు కూడా పని చేయాల్సిన దుస్థితి! అదుకని ఆశాలును, ఆ తర్వాత ఆ ఊరు పోలీసు పటేల్ ఇంట్లో పాలేరుగా చేర్చాడు సాయిలు. రెండేళ్ళు నరకమును భవించాడు ఆశాలు. ఆ తర్వాత ఇంట్లో గొడవపడి నిజామాబాద్ గుండా ముంబయి బాటపట్టాడు. మొదట్లో ఎన్నో డక్కామొక్కీలు తిని, ఓ సహృదయుని ఆసరాతో బి.ఈ.ఎస్.టి (బాంబే ఎలక్ట్రిక్ సిటీ అండ్ ట్రాన్స్‌పోర్ట్)లో హెల్పర్‌గా చేరాడు.

పని చేస్తూనే రాత్రి స్కూల్లో ఎస్.ఎస్.సి చేశాడు. ఆ తర్వాత ప్రభుత్వపు ఎలక్ట్రిషియన్ పరీక్ష నెగ్గాడు. ఉద్యోగంలో ప్రమోషనొచ్చింది. ఇంకో ఆరుగురితో ఓ గుడిసెలో తలదాచుకున్న ఆశాలు, చాల్లో (ఒంటి గదుల సమూహం) ఓ రూమ్‌కి మారాడు. క్రమక్రమంగా మూడు గదుల కంపెనీ క్వార్టరు మెట్లెక్కాడు. ఆనందం బాల్యమంతా చాల్, క్వార్టరులోనే గడిచింది.

అతని తోబుట్టువులు- ఓ తమ్ముడు, ఇద్దరు

## ఆడకూతురు!

**ము**క్కూమొహం
తెలీనివాడికే
నక్షత్రబలాలు తేల్చి
ఆకాశమంత పందిరివేసి
మూడుముళ్ళ సంబరం చేసి
సారె సామాన్లతో వెళ్ళి
మనసు సర్వస్వం అప్పగించి
ఆర్నెల్లు తిరక్కముందే
నెలతప్పి నీరసం తెచ్చుకొని
నవమాసాలూ మోసి
ప్రేమముద్దను కని
మమతల పాలుపోసి
ధర్మాసుపత్రిలో
నానారకాల ఖర్చులు భరిస్తే
మూడోరోజు మాయమైంది
పసికందు! పసికందు!
ఎవరి నిర్లక్ష్యం
అందరికన్నా
కెమేరా నం
క్లూ ఇచ్చింది
ఇదొక మేల్కొలుపు
శిశువుల్ని పహరాకాయండి
పెళ్ళిచేసి పంపిన
ఆడకూతురికి
జీవితాంతం అండగా వుండండి!

జి.వి.ఎస్.ప్రియంవద

చెల్లెళ్ళు మాత్రం కంపెనీ క్వార్టరులోనే పుట్టి పెరిగారు.

అరె! అదేమిటి? స్కైవే టవర్స్ ఇరవై ఆరవ అంతస్తు నుండి వేడి సెగలొస్తున్నాయి? ఏమైందో చూద్దాం... పదండి.

''మీకు నేనన్నా, నా మాటన్నా లెక్కలేదు, ఎంత సేపూ మీ సోది మీదే. అవే దరిద్రపు ఊసులు, గుడిసెల ఆకలి కబుర్లు, చాల్లోని ఉత్సవాలు, ఊరేగింపులు''

''నీలా నేను నోట్లో వెండి చెంచాతో పుట్టలేదు. గుడిసెలో పుట్టాను. చాల్లోని ఆప్యాయతల మధ్య పెరిగాను. ఆ అనుభూతులే నాకిప్పుడు ప్రాణ వాయువునిస్తున్నాయి. లేకపోతే ఈ కలుషితపు డబ్బుగాలిలో ఊపి రాడక చచ్చేవాణ్ణి''

''ఇంత పోష్ ఫ్లాట్‌లో ఉండే అనుభూతిని ఆస్వాదించేబదులు, ఠికాణాలేని మీవారి గురించి ఆలోచించి, మనసుపాడుచేసుకోవడం మీకే చెల్లింది''

''సంతోషం ఫ్లాట్ గోడల్లోంచిరాదు. అక్కడ ఉండే మనుషుల పరస్పర అవగాహననుంచి వస్తుంది. వారి మధ్య ఉండే అనురాగం నుండి పుట్టుకొస్తుంది. నీ పోరుపడలేక భారీలోన్ తీసుకుని ఈ ఫ్లాట్‌కొన్నాను. ఈ పరిస్థితుల్లో మన ప్రక్కవాళ్ళలాగ ఖరీదైన ఇంటీరియర్స్ చేద్దామంటే ఎలా కుదురుతుంది? ప్రస్తుతం మన పాత ఫర్నీచర్ వాడుకుని, కొంత వెసులుబాటు చూసుకుని కొత్త ఫర్నిచర్ గురించి ఆలోచిద్దామంటే నీచెవికెక్కదు. నీమాటే కాని, ఎదుటివారిని పట్టించుకోవు''

''ఫర్నీచరుకి కూడా ఇప్పుడు బ్యాంకులు అప్పులిస్తున్నాయి. అందరూ చేతిలో డబ్బులుండే కొంటున్నారా? ఏదో చదువు, ఉద్యోగం ఉందిగదా నన్ను మీకిచ్చి, మానాన్న నా గొంతుకోశారు. మీరేమో ఇంకా మీ వాళ్ళను పట్టుకు వేళ్ళాడుతున్నారు. పూజలనెపంతో వారిని మేపుతూ, మా కనీసావసరాలకి కటకటలాడేట్టు చేస్తున్నారు'' ముక్కు చీదింది కాంచన.

''అనవసరంగా మీ నాన్నని ఆడిపోసుకోకు. కాలేజీలో నీవే గదా నా వెంటపడి, వేధించి, ఆపై మీనాన్నతో రాయబారం నడిపావు? అంతకీ మావాళ్ళు వెనకాడారు. వారి అనుమానం నిజమైంది''

❖ ❖ ❖

ఆనందరావు, కాంచనలమధ్య ఇంకా చాలా మాటలు దొర్లాయి. అవన్నీ మనం బాహాటంగా ఎండగట్టడం

బావుండదు, సారాంశమేంటంటే ఎంత హోదాగల ఉద్యోగంలో ఉన్నా ఆనందరావులో అతని పాత వాసనలు పోలేదు. నెలజీతం లక్షల్లో వున్నా అతను ప్రతిపైసా ఆచితూచి ఖర్చుచేస్తాడు. 'మౌనంగానే ఎదగమనీ, ఎదిగినకొద్దీ ఒదగమనీ...' పాట ఆనందరావుని చూసే రాసారేమో? ఏమాత్రం ఆర్భాటం లేకుండా, జీవితంలో ఎన్నో మెట్లను అధిరోహించాడతను.

ఇప్పుడు ఆనందరావు ఇరవై ఆరో అంతస్తులో ఉన్నా అతని కాళ్ళుమాత్రం నేలకే అంటుకుని ఉన్నాయి. అందుకే జీవితంలో అంతగా పైకిరాని తన వాళ్ళంటే ఎంతో ప్రేమ, సానుభూతి. వారి దగ్గరికి పోవడానికి కాంచన విముఖంగా ఉండడంతో అతనొక్కడే తన వాళ్ళింటికి, తన పాతబస్తీకి వెళ్తుంటాడు.

అమ్మా నాన్నలు, పిన్నీ బాబాయిలు, అన్నదమ్ముళ్ళ, అక్కాచెల్లెళ్ళ, అత్తామామయ్యల వదినా మరదళ్ళ గుండె చప్పుడు వింటాడు. వారి ఆత్మీయతను అనుభవిస్తాడు. వారి పలకరింపుతో పులకిస్తాడు, వారికి చిన్న బహుమతులు ఇచ్చి బోలెడు ఆప్యాయతను ఆరగిస్తాడు. అది కాంచనకు గిట్టదు. ఎప్పుడూ తమకంటే పై మెట్టున ఉన్నవారితోనే సంబంధబాంధవ్యాలుంచుకోవాలని ఆమె అభిలాష. దానిలోని కృత్రిమత్వం ఆనందరావు భరించలేడు. ఈ విషయం చిలికి చలికి

## అవసరం తీరేదాకా! అమ్మచాలు!

అమ్మని కాకాపడుతున్నాడు కొడుకు
అమ్మ బలంగా పనులు చేసేదాకా
అమ్మకమ్మగా వండిపెట్టేదాకా
అమ్మ అవసరం తీరేదాకా!
సర్దాపడింది కొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజనీరు
బెంగపడి ఆనందించింది ఉద్యోగం బెంగుళూరు
ఉద్యోగమట అమెరికాలో! ఆవేదన హద్దుల్లో వుంచింది
వెళ్ళిపోతాడా ఆయన్నీ నన్నూ వదలి! బాధహద్దులు దాటింది
ఓదార్చాడు రెండేళ్ళకే వస్తాను కదమ్మా అని
తరుగుతున్న రోజుల్ని కనులు కాయలు కాచేలా చూస్తోంది
వచ్చిన కొడుకుని చూసి సంబరపడింది కొండంత
అదృష్టవంతురాల్ని నేను ఆనందం ఆకాశమంత!
ఉండలేను నీక దూరంగా రామ్మా! అన్నాడు చికాగో
నాన్నొద్దు ఉంటాడులే ఇక్కడ కనపడనీయలేదు చికాకు
బోలెడంత పంపిస్తా డబ్బు ఆయనకుండదు ఏ లోటూ
నువ్వురాకపోతే అమ్మా! నేను వెళ్ళలేను నీమీద ఒట్టు!
అమెరికా తీసుకువెళ్ళి కాపలాపెట్టాడు అమ్మను బామ్మగా
నిలబెట్టాడు పనిమనిషికన్నా ఒక మెట్టు ఎక్కువగా
మనవడు మనవరాళ్ళతో ఆడుకోమ్మా సరదాగా
'టామీ' కూడా తోడుంటుందిలే నీకు భయంలేకుండా!
తెలిసింది ఎందుకు తీసుకువచ్చాడో అమ్మకు
భర్తనొదలి వచ్చినందుకు బలయింది ఆత్మక్షోభకు!
నాన్నని చూడాలని ఉందిరా! అని పెట్టింది వేగిరం
త్వరగా వచ్చెయ్యమని విసుక్కుని, కసురుకుని పంపించాడు
క్షమించమని వేడుకుంది భర్తను వదలి వెళ్ళినందుకు
అప్పుడప్పుడూ చూస్తూ వుంటారీ తలిదండ్రులు
ఆకాశంలో తిరిగే విమానాల్ని
తెలియకుండా ఒకరికొకరు తుడుచుకుంటారు
జారుతున్న కన్నీళ్ళని!

మల్లెమొగ్గల గోపాలరావు

గాలివానౌతుంది. అప్పుడప్పుడు వేడిసెగలు పుడతాయి.

కాంచన పోరువల్లే ఆనందరావు పెళ్ళై ఏడాది తిరగకుండానే తనకుటుంబం నుంచి వేరుపడ్డాడు. జన్మాంతరబంధం తెంపుకోలేక, పేగుబంధం తెంచుకున్నాడు. ఆ తర్వాత ఆనవాయితీగా అత్తవారికి చేరువయ్యాడు. ఆడవారికి 'తన'వారిపై మమకారం తరతరాలుగా ఉన్నదే.

కాని అది ఆమె అత్తింటివారిపై కేవలం 'కారం'గా మారితే? అదే జరిగిందిక్కడ. ఆనందరావు 'తన' వారిని కన్నెత్తికూడా చూడొద్దని కాంచన ఆంక్షలు. అవి అతను పెడచెవినపెడతాడు. ఇంకేముంది? ఇంట్లో పిల్లలకు మెలోడ్రామా, హర్రర్ కలగలిసిన సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది. ఆనందరావు సంయమనం పాటించిన కొద్దీ కాంచన ఆగడాలు మితిమీరుతాయి.

ఇప్పుడు వారిమధ్య మాటల తూటాలకు కారణం సత్యనారాయణవ్రతం!

కొత్తఫ్లాటుకు మారిన సందర్భంగా సత్యనారాయణ వ్రతం చేయాలని ఆనందరావు అభీష్టం. కేవలం వ్రతం మట్టుకే అయితే పరవాలేదు, కాని ఆ సాకుతో అతని కుటుంబ, బంధుమిత్రుల చేయి కడగాలనుకోవడమే ఈ తుఫానుకు నాంది.

''ఇంత మంచి ఫ్లాటుకి అలగా జనం రావడమా? హవ్వ! నలుగురి ముందు తన పరువేంకాను? అయినా అడ్డమైనవారికి వండి వార్చడానికిదేమైనా ధర్మసత్రమా?'' ఇదీ కాంచన పిడివాదం.

ఇద్దరిమధ్య వాగ్యుద్ధం సాగుతూనే ఉంది.

అదేమిటి? ఎవరో ఆనందరావు ఫ్లాటు కాలింగ్‌బెల్ నొక్కుతున్నారు? పాపం వారి పని ఇక మరుహూష్... ఆనందరావు తలుపుతీశాడు.

''బావున్నావా ఆనందం? బావున్నావా చెల్లెమ్మా?''

''బావున్నాం బాలయ్యా! రా, వచ్చి కూర్చో'' ఆనందం తన బాల్యస్నేహితునికి ఆత్మీయ స్వాగతం పలికాడు.

పనిగట్టుకుని ఇంత దూరం ఏ టెండరెయ్యడానికి వచ్చాడో అని మనసులో తిట్టుకుంటూ, పైకి మాత్రం ''బావున్నామన్నయ్యా! వదిన, పిల్లలు కులాసా గదా?''

''కులాసాగానే ఉన్నారమ్మా. మీరు మా ఇంటికి రాక ఎన్నేళ్ళయిందో అని ఎప్పుడూ జ్ఞాపకం చేస్తుంటారు మావాళ్ళు''

''ఈ పిల్లల చదువులు కాదు కానీ, ఎక్కడికెళ్ళాలన్నా అస్సలు కుదరడంలేదన్నయ్యా. అయినా ఈయన అప్పుడప్పుడు వస్తుంటారు కదా?''

''మాకదే సంతోషమమ్మా. ఇంతపెద్ద మేనేజరై కూడా మమ్మల్ని, మా చాల్‌ను మరచిపోలేదని ఎప్పుడూ అనుకుంటుంటాం. అదే మాట నలుగురికీ చెబుతాం. ఇతను మాకు గర్వకారణం''

## నానీలు

తారల కళ్ళకు
గ్లిజరిన్
మనిషి మనీ పర్సుకు
సీజరిన్

వాడు
చాపకిందంతా
దోచుకుని తింటాడు
పైకి దొరనే అంటాడు

రెండు హృదయాలనేకం
చేసేది తాళి
దాన్ని సృష్టించినోడి
బతుకెగతాళి

కార్మిక కడ్పుకోత
విఐపి గంధపూత
టిటిడి ప్రస్థానం
భక్తికేదీ స్థానం

దేహంలో మనస్సు
యాంత్రికమైంది
దేశంలో యశస్సు
తాంత్రికమైంది

ఎస్.వి.రఘువీర్ ప్రతాప్

''కాంచీ! బాలయ్యకు మంచినీళ్ళివ్వు'' బాలయ్య వైపు తిరిగి ''ఇంత ఎండలో వచ్చావేం బాలయ్య?''

''అందరికీ ఆహ్వానపత్రికలిస్తూ వచ్చేసరికి ఈవేళ యింది. నీకు తెలుసుగదా? మేమూ క్రొత్తబిల్డింగులోకి మారాం. మొక్కుతీర్చుకోవడానికి ఈ మధ్యే తిరుపతి వెళ్ళాం. రేపు పెట్టెపూజ, సత్యనారాయణ వ్రతం చేస్తున్నాం. మీరంతా తప్పకుండా రావాలి'' బాలయ్య అభ్యర్థన.

ఆనందరావుకు తాము మొట్టమొదట తిరుపతి వెళ్ళొచ్చిన రోజులు జ్ఞప్తికి వచ్చాయి. ఆరోజుల్లో ఏదైనా యాత్రనుండి వచ్చినవారు 'పెట్టెపూజ' చేసే పద్ధతి ఉండేది. దేవుని ప్రసాదం, బొట్టు, గాజులు, దారాలు, ఫోటోలు ఇలా ఆ సమాగ్రి అంతా వేరే ఓ పెట్టెలో పెట్టి తీసుకొచ్చేవారు. పెట్టెపూజ చేసింతర్వాత ఆయా వస్తువులు తమ బంధుమిత్రులకు పంచేవారు. తమ అమ్మ, నాన్న అప్పుడలాగే చేశారు. ఇప్పుడు తిరుపతి వెళ్ళడం చాలా మామూలు విషయమైంది. తాము సంవత్సరం, రెండు సంవత్సరాలకి వెళ్తుంటాం, కాని ఎప్పుడూ 'పెట్టె పూజ' చేసింది లేదు.

''తప్పకుండా వస్తాం, తిరుపతి ప్రసాదం పెడతామంటే రాకుండా ఉండగలమా?''

ఆనందరావు, కాంచన ఈ విషయంలో మాత్రం జంటగా పలికారు.

టీ సేవించి బాలయ్య సెలవు తీసుకున్నాడు.

హమ్మయ్య! బాలయ్యపై పిడుగుపడలేదంటే అదంతా శ్రీవెంకటేశుని చలవే!

ఫ్లాట్లో మళ్ళీ మాటలు మొదలయ్యాయి. అయితే శబ్దస్థాయి మారింది. మిగతా విషయాల్లో ఎలా ఉన్నా, శ్రీవేంకటేశ్వరసామివిపై మాత్రం కాంచనకు ఎనలేని భక్తి, విశ్వాసం, అందుకని బెట్టు చేయకుండా మర్నాడు పరేల్ వెళ్ళడానికి ఓటేసింది. దానికింకో కారణం కూడా ఉంది. చాల్‌ను కూల్చి, ఆస్థానంలో అక్కడి నివాసులకు కొత్తగా కట్టిన బిల్డింతూ, దాని ప్రక్కనే కట్టిన ముప్పై అంతస్తుల బిల్డింగు చూడాలనీ, అక్కడి ధరలు కనుక్కోవాలని కుతూహలంగా ఉంది.

మర్నాడు సెలవుకావడంతో ఆనందరావు, కాంచన, వారి ఇద్దరు పిల్లలు తమ పడవలాంటి కారులో పరేల్ చేరారు. అక్కడ వారికి ఘనస్వాగతం లభించింది. ఎంతో గౌరవంతో వారిని ఓ ప్రత్యేక ఫ్లాటులో దింపి ఎన్నో అతిథి మర్యాదలు చేశారు.

తమను అబ్బురంగా చూసేవారి కళ్ళల్లోని మెరుపు చూసి, కాచంన ఛాతీ పొంగింది. తన భర్తంటే వారికెంత గౌరవమో తెలిసివచ్చింది. ఇళ్ళు చిన్నవైనా చాలా పొందికగా అన్ని హంగులు అమర్చిన వైనం గమనించి, ఆశ్చర్యపోయింది. ఓ హాలు, వంటగది బాత్రూం, టాయిలెట్ ఉన్న ఈ ఫ్లాట్లకూ, మునుపటి ఒంటిగదుల చాల్‌కూ పోలికే లేదు. ఇప్పుడు ఇంట్లోనే కాబట్టి కామన్ టాయిలెట్ల ముందు చాంతాడంత క్యూ అవసరం లేదు. కొన్ని లక్షలు చేసే ఈ ఫ్లాట్లు ఉచితంగా ఇచ్చారంటే నమ్మలేకుండా ఉంది. అదేమాటంటే అక్కడున్న ఓ రిటైర్డ్ హెడ్‌మాస్టర్ జవాబిచ్చాడు.

''మహారాష్ట్ర ప్రభుత్వం, స్లం రిహాబిలిటేషన్ పథకం ద్వారా, పాత మురికివాడల, చాల్ల నిర్మూలనకు కంకణం కట్టుకుంది. దానిలో భాగంగా అక్కడ ఏటవాలుగా ఉన్న వాడలను కూల్చి ఆ స్థానంలో బహుళ అంతస్తులున్న భవనం కట్టి మొదట అక్కడి నివాసులకు పునరావాసం కల్పించాలి.

వారు వారి కొత్త మూడొందల చదరపు అడుగు ఫ్లాట్లకు మారిన తర్వాత పక్కన మిగిలిన ఖాళీ స్థలంలో ఇంకో బహుళ అంతస్తుల బిల్డింగు కట్టి, ఆ ఫ్లాట్లు మార్కెట్ ధరకు వేరే వారికి అమ్ముకోవచ్చు. దీనివల్ల బిల్డర్లు, వారు గుడిసెవాసులకై కట్టిన బిల్డింగు ఖర్చు కంటే ఎన్నో రెట్లు లాభం పొందే అవకాశం ఉంది. ఇదే స్కీము ద్వారా ఏసియాలోకెల్లా పెద్దమురికివాడగా కుఖ్యాతి గాంచిన 'ధారావీ' రూపురేఖలు మార్చే పథకం కూడా 'నిశ్చయమైంది'' హెడ్‌మాస్టర్ ముగించాడు.

ఇంతలో భోజనాలకు లేవాలని పిలుపొచ్చింది. ఆనందరావు కుటుంబ భోజనానికి ప్రత్యేక ఏర్పాటుండడంతో, వారు తప్ప మిగతావారు భోజనాలకు లేచారు. ఆనందరావు ప్రభృతులు కొబ్బరికాయ, ఫలాలు భగవంతుని సన్నిధిలో ఉంచి భక్తితో తీర్థ ప్రసాదాలు సేవించారు.

రెండు వైపులా ఫ్లాట్లు, మధ్యలో వంద అడుగుల పొడవు, ఆరడుగుల వెడల్పు ఉన్న ప్యాసేజి. ఆ ప్యాసేజిలోనే భోజనాలు ఏర్పాటు చేశారు. రెండు వరుసల్లో దాదాపు వందమందికి చాపలుపరచి అరిటాకుల్లో వడ్డించారు. యువతీ యువకులు వివిధ పదార్థాల పాత్రలతో అటూ ఇటూ తిరుగుతూ అడిఇనవారికీ, అడగనివారికీ కొసరి, కొసరి వడ్డిస్తున్నారు.

అందరి మొహాల్లో చెరగని నవ్వు, ఏదో అపురూప సంబరంలో పాలుపంచుకుంటున్న అనుభూతి. అవి చూసి కాంచన, పిల్లలు తాము అప్పుడప్పుడు పార్టీల్లో

తినే బఫే భోజనాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు.

చిన్న ప్లేటు, ఎన్నో పదార్థాలు. అవి ప్లేట్లో సర్దలేక కూరలు, కలగాపులగం అయ్యే చిత్రం కళ్ళముందుకు వచ్చింది. మారు వడ్డింపుకు, మళ్ళీ క్యూలో వెళ్ళడానికి బద్ధకంతోనో, మొహమాటంతోనో అర్ధాకలితో భోజనం అయిందనిపించడం మననం చేసుకున్నారు.

ఆ బంతి అరగంటలోపే లేవడం, ఆ చోటంతా శుభ్రపరచడంకూడా అయిపోయింది. తమ ప్రత్యేక ఏర్పాటును సున్నితంగానే వద్దని చెప్పి, కాంచన, పిల్లలు అందరితోపాటు రెండవ బంతిలోకూర్చున్నారు. వారిని ఆనందరావు అనుసరించాడు.

అందరికీ అదో ఆశ్చర్యం! అరిటాకుల్లో అచ్చమైన తెలుగు వంటలు! ఎన్నడూ రుచిచూడని పిండివంటలు! వారికి ఏదో లోకంలో ఉన్నట్టుంది. వారు వద్దన్నా బొబ్బట్లు, ముద్దపప్పు మళ్లీ మళ్ళీ వడ్డించారు. డైట్ కాన్షస్ కాంచన తన భేషజాన్ని ప్రక్కనపెట్టింది. పిల్లలకు తామెప్పుడూ తినే బర్గర్, పిజ్జా, పాస్తాలు వీటిముందు పేలవమనిపించాయి. తన ఫేవరిట్ చైనీస్, థాయ్ పదార్థాలు ఈ అచ్చతెలుగు వంటకాకు ఏమాత్రం సరితూగవనుకుంది కాంచన. ఆనందరావుకు ఇవి మామూలే కాబట్టి పెద్ద తేడా అనిపించలేదు.

తన కుటుంబం ఆ భోజనాన్ని ఆస్వాదించడమేకాక అందరితో కలివిడిగా మెసలడంతో అతను చాలా పొంగిపోయాడు. అందరి ద్గరా ఆత్మీయ వీడ్కోలుతో వారు తిరుగు ప్రయాణం మొదలుపెట్టారు. కాంచన తన పుట్టింట్లో జరిగే ఫంక్షన్లు జ్ఞప్తికి తెచ్చుకుంది. ఆ దర్పం, ఆ కృత్రిమ నవ్వులు, నోరు మాట్లాడుతుంటే నొసటి వెక్కిరింపులు, అన్నీ మననం చేసుకుంది.

తమ పక్కింటివారు లక్షరూపాయలు ఖర్చుపెట్టి హోటల్లో చేసిన బర్త్‌డే పార్టీ గుర్తుకొచ్చింది. అక్కడంతా ఫార్మాలిటీ, ఫ్యాషన్ పరేడ్. ఇక్కడ? జీవం తొణికిసలాడింది. వారి అభిమానం తట్టుకోలేక గుండె బరువైంది. అదేమాట ఆనందరావుతో అంటే...

''కాంచీ! వీరు భోజనాన్ని ప్రేమలో రంగరించి వడ్డిస్తారు. అందుకే ఆ రుచి!''

''నిజమేనండీ ఇన్నాళ్ళు మీరు చెబితే ఏమో అనుకున్నాను, కాని ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తే, మీరు చెప్పిందానికంటే ఎన్నో రెట్లు బావుంది. అందరూ కలిసి వుంటే ఎంత ఆనందమో!

వచ్చే ఆదివారం మనింట్లో సత్యనారాయణవ్రతం చేస్తున్నాం. ఆ ఏర్పాట్లేవో చూడండి. వీరినే ఓరోజు ముందు వంటలకుపిలవండి. నేను స్వయంగా వెళ్ళి అత్తమ్మను, మామయ్యను రెండు రోజులముందే తీసుకొస్తాను. అలాగే మరిదిగారికి, మరదళ్ల కుటుంబాలకి ఫోన్లు చేస్తాను. వారందరినీ, చాల్లో వారిని మనింటికి తీసుకురావడానికి రెండు బస్సులు మాట్లాడండి''

''ఆజ్ఞ మహారాణీ!'' ఆనందరావు అభినయంతో ఆ ఇంట్లో నవ్వుల పువ్వులు.

ఇంకా మనకిక్కడేం పని? పదండి, మనమూ మన ఇళ్ళల్లో ఇలాంటి నవ్వుల పూలు పరుద్దాం. ■

## వాడిన పుష్పం

**త**న జీవితం శిథిలమైనా
తాను మాత్రం శిల్పంలా కనిపిస్తుంది
తన మనసు ఎడారైనా
వేరొకరికి ఒయాసిస్సై దేహ దాహం తీరుస్తుంది
తనవి కన్నీరింకిన కళ్ళైనా
ఆనందపు మెరుపులద్ది మైమరిపిస్తుంది
తన మేను మేడిపండులా మారినా
రసికులను పూల చెండై పలకరిస్తుంది
తాను బ్రతుకుతున్న శవమై
పరుల వశమై పరవశాన్నిస్తుంది
కడుపుకూటికై పడుపువృత్తిలో
పతనపథంలో పతిత
తనువంతా శిశిరం సోకిన తరువులా మారగా
జీవితమార్గపు చివరి అంచులో
రంగు వెలసిన చిత్రంలా
వసివాడిన పుష్పంలా
జీవమున్న ప్రేతంలా
వెలలేని వెలయాలు ఏకాకై నిలుస్తుంది
ఆలంబన కరువై అనాథశవమై మిగులుతుంది

ఇంద్రగంటి మధుసూదనరావు